ముగిసిన శ్రీవారి బ్రహ్మోత్సవాలు



శంషాబాద్: పట్టణంలోని శ్రీవెంకటేశ్వర స్వామి దేవాలయంలో ఐదురోజుల పాటు బ్రహ్మోత్సవాలు వైభవంగా జరిగాయి. సోమవారం ముగింపు రోజున బాలభోగం, నిత్యహోమం, పూర్ణాహుతి, అభిషేకం, చక్రతీర్థం, పుష్పయాగం, తీర్థ ప్రసాదాలు తదితర కార్యక్రమాలతో ముగిసింది. శ్రీమాన్ కాటూరి శ్రీనివాసాచార్యుల నేతృత్వంలో పూజా కార్యక్రమాలను నిర్వహించారు. ఆలయ అధ్యక్షులు వివేకానంద గుప్తా, ప్రధాన కార్యదర్శి నందకిశోర్ గుప్తా, దేవాలయ అర్చకులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యలపై పోరాడాలి



సమావేశంలో మాట్లాడుతున్న చంద్రమోహన్

మైలార్‌దేవ్‌పల్లి: నిరంతరం ప్రజా సమస్యలపై పోరాడి పేదలకు న్యాయం చేయాలని సీపీయం జిల్లా కార్యవర్గ సభ్యులు చంద్రమోహన్ అన్నారు. సోమవారం డివిజన్ పరిధిలోని నేతాజీ నగర్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బీజేపీ హయాంలో పెంచిన నిత్యవసర గ్యాస్ పెట్రోల్ ధరలను తగ్గించాలని డిమాండ్ చేశారు. టీఆర్ఎస్ హయాంలో పేదలకు డబుల్ బెడ్రూం ఇళ్లను అర్హులైన వారికి కేటాయించలేదని మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం మూసీ పరీవాహక ప్రాంతాలలో నివసించే పేదల ఇళ్లను కూల్చివేస్తోందని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ రాజేంద్రనగర్ కన్వీనర్ రుద్రకుమార్, పార్టీనాయకులు బాలస్వామి, వెంకటస్వామి, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

దసరా వేడుకలకు భారీ బందోబస్తు ఏర్పాటు చేయాలని వినతి



రాజేంద్రనగర్ డీసీపీకి వినతిపత్రం అందజేస్తున్న గురుద్వార్ నిర్వాహకులు చేతన్‌సింగ్

అత్తాపూర్: డివిజన్ నౌనెంబర్ ప్రాంతంలో దసరా వేడుకల సందర్భంగా భారీ బందోబస్తు ఏర్పాటు చేయాలని గురుద్వార్ నిర్వాహకులు చేతన్‌సింగ్ కోరారు. ఈ మేరకు సోమవారం రాజేంద్రనగర్ డీసీపీ శ్రీనివాస్, అత్తాపూర్ సీఐ వెంకటరామిరెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దసరా సందర్భంగా నౌనెంబర్ ప్రాంతంలో భారీ ఊరేగింపు చేపడుతున్నామన్నారు. గౌలిగూడ, అంబర్‌పేట్, అమీర్‌పేట్ గురుద్వార్‌లతో పాటు హైదరాబాద్ నలుమూలలో ఉన్న గురుద్వార్‌ల నుంచి భారీగా ఈ ర్యాలీలో స్థానికులు పాల్గొంటారన్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు బందోబస్తు చర్యలు చేపట్టాలని కోరామన్నారు. ఈ కార్యక్రమంలో హర్‌భజన్‌సింగ్, శైలేందర్‌సింగ్, జితేందర్‌సింగ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజావాణిలో వచ్చిన ఫిర్యాదులను పరిష్కరిస్తున్నాం: డీసీ

రాజేంద్రనగర్: ప్రజావాణి కార్యక్రమంలో వచ్చిన ప్రతి ఫిర్యాదును సంబంధిత అధికారులు సందర్శించి పరిష్కరిస్తున్నారని జీహెచ్‌ఎంసీ డిప్యూటీ కమిషనర్ రవి కుమార్ తెలిపారు. సోమవారం సర్కిల్ కార్యాలయంలో ప్రజావాణి కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ.. సర్కిల్ పరిధిలోని 5 డివిజన్లలో నివసిస్తున్న ప్రజలు ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అన్ని విభాగాల అధికారులు ప్రతి సోమవారం ఉంటారని, ఎలాంటి సమస్యలున్న ప్రజావాణి కార్యక్రమానికి హాజరై ఫిర్యాదు చేసి పరిష్కరించుకోవాలని సూచించారు. సోమవారం అందిన ఫిర్యాదులను సంబంధిత అధికారులకు పంపించామని త్వరలో పరిష్కరిస్తామన్నారు.

పనులను త్వరగా పూర్తి చేయాలి



పనులను పరిశీలిస్తున్న ఎంఐఎం ఎమ్మెల్సీ మిర్జా రహ్మత బేగ్

అత్తాపూర్: అభివృద్ధి పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ సకాలంలో పూర్తి చేయాలని ఎంఐఎం ఎమ్మెల్సీ మిర్జా రహ్మాత బేగ్ ఆదేశించారు. సులేమాన్‌నగర్ డివిజన్ మెయిన్ ఫిరంగి నాలాను చింతల్‌మెట్ గ్యాస్ కంపెనీ నుంచి ఆర్‌సీసీ వాటర్ లైన్ పనులను ఆయన అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అభివృద్ధి పనులను సకాలంలో పూర్తి చేయాలని, ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ నవాజుద్దీన్ అహ్మద్, ఆలీ తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ సభ్యత్వానికి విశేష స్పందన



బీజేపీ సభ్యత్వాన్ని అందజేస్తున్న రాష్ట్ర ఉపాధ్యక్షులు సంజయ్ తదితరులు

అత్తాపూర్: బీజేపీ పార్టీ ఆధ్వర్యంలో చేపడుతున్న సభ్యత్వ నమోదు కార్యక్రమానికి విశేష స్పందన లభిస్తోందని రాష్ట్ర ఉపాధ్యక్షులు సంజయ్ అన్నారు. డివిజన్ బీజేపీ ఓబీసీ మోర్చా ప్రధాన కార్యదర్శి వెంకటేష్ ఆధ్వర్యంలో సోమవారం సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో సంజయ్ ముఖ్య అతిథిగా హాజరై ప్రజలకు సభ్యత్వాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రతి బూత్‌కు 200 సభ్యత్వాలను చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మల్లారెడ్డి, కొమురయ్య, అడికే రాజు, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా దుర్గామాతకు పూజలు



మైసమ్మ ఆలయంలోని పూజల్లో ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్



హైదర్షాకోట్ విజయ గణపతి ఆలయంలో కుంకుమార్చనలో భక్తులు



నార్సింగిలో అమ్మవారిని పూజిస్తున్న ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్



అమ్మవారి జాగరణ ఉత్సవాల్లో ఎమ్మెల్యే



భక్తులతో కలిసి దాండియా ఆడిన ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్



నార్సింగి అమ్మవారి జాగరణలో కాంగ్రెస్ అధ్యక్షుడు అశోక్‌యాదవ్, కాంగ్రెస్ నాయకులు



మణికొండ క్వార్టర్స్ అమ్మవారి పూజల్లో మహిళా కౌన్సిలర్లు

బండ్లగూడ: మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని దేవీనవరాత్రి ఉత్సవాలు ఘనంగా కొనసాగుతున్నాయి. మైసమ్మ ఆలయంలో మైసమ్మ తల్లి జాగరణ కార్యక్రమంలో ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్ హాజరైయ్యారు. ఈ సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవాలయ నిర్మాణ ధర్మకర్త బండి సురేష్, కార్పొరేటర్లు సాగర్‌గౌడ్, శ్రీనాథ్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

హైదర్షాకోట్‌లో...

హైదర్షాకోట్‌లోని విజయ గణపతి ఆలయంలో దేవీనవరాత్రులు 5వ రోజు వైభవంగా జరిగాయి. దేవాలయంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు చేయడంతో పాటు మహిళలు కుంకుమార్చన కార్యక్రమాన్ని నిర్వహించారు. స్థానిక ప్రాంతాలకు చెందిన భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు.

భక్తిశ్రద్ధలతో పండగ జరుపుకోవాలి

మణికొండ: పండుగలను భక్తి, శ్రద్ధలతో సాంప్రదాయబద్ధంగా కలిసిమెలిసి జరుపుకోవాలని ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్ అన్నారు. నార్సింగి మున్సిపాలిటీ కేంద్రంలో ఆదివారం రాత్రి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అశోక్‌యాదవ్ ఆధ్వర్యంలో జరిగిన దుర్గామాత ప్రత్యేక పూజ, జాగరణ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, అందరితో కలిసి దాండియా ఆడి సందడి చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నార్సింగిలో అనాధిగా నవరాత్రి ఉత్సవాలతో పాటు జాగరణ కార్యక్రమాన్ని అశోక్ యాదవ్ నిర్వహించటం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున భక్తులు, నార్సింగి కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు. మణికొండ, నార్సింగి మున్సిపాలిటీల పరిధిలోని పలు గ్రామాలలో నెలకొల్పిన అమ్మవారి మండపాలలో పెద్ద ఎత్తున పూజలు నిర్వహించారు. సోమవారం అమ్మవారు మహా చండీ రూపంలో భక్తులకు దర్శనం ఇచ్చారు.



ధర్మగిరిలో లలితా త్రిపుర సుందరీగా అమ్మవారు

లలితా త్రిపుర సుందరీ అవతారంలో..

శంషాబాద్: పట్టణంలోని ధర్మగిరి దేవాలయంలో శరన్నవరాత్రి ఉత్సవాలు అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి. సోమవారం అమ్మవారు లలితా త్రిపుర సుందరీగా భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా అమ్మవారికి నిత్యంహోమం, అభిషేకం, లలితా సహస్రపారాయణం తదితర కార్యక్రమాలు నిర్వహించారు.

భక్తి శ్రద్ధలతో శరన్నవరాత్రి వేడుకలు

రాజేంద్రనగర్: దేవీశరన్నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని ఆలయాలు, మండపాలు రంగు రంగుల విద్యుత్ దీపాలతో కళకళలాడుతున్నాయి. ఉత్సవాల సందర్భంగా దేవాలయాలతో పాటు స్థానిక బస్తీలు, ప్రధాన రహదారులు విద్యుత్ దీపాలతో ముస్తాబు చేశారు. దీంతో ఆలయాలతో పాటు పరిసరాలు విద్యుత్ దీపాలతో దర్శనమిస్తున్నాయి. నవరాత్రుల నేపథ్యంలో అమ్మవారికి ప్రతిరోజు ప్రత్యేక పూజా కార్యక్రమాలు, హోమాలు, కుంకుమార్చన తదితర కార్యక్రమాలతో పాటు అన్నదాన కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. దీంతో ఎక్కడ చూసినా పండుగ వాతావరణం కనిపిస్తోంది.



ప్రత్యేక అలంకరణలో కోట మైసమ్మ అమ్మవారు

అమ్మవారికి ప్రత్యేక పూజలు

అత్తాపూర్: డివిజన్ పరిధిలో దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలు ఘనంగా కొనసాగుతున్నాయి. అత్తాపూర్‌లోని రఘువీరా భక్త సమాజం ఆధ్వర్యంలో ప్రతిష్ఠించిన దుర్గామాతకు భక్తులు భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహిస్తున్నారు. ఈ పూజల్లో అధ్యక్షులు హన్మంత్‌రెడ్డి, శేఖర్‌గౌడ్, ప్రభాకర్‌రెడ్డి, బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



విద్యుత్ దీపాలతో కళకళలాడుతున్న కోట మైసమ్మ ఆలయం



గ్రీన్ సిటీ పోచమ్మ ఆలయంలోని పూజల్లో పాల్గొన్న భక్తజనం



రఘువీరా భక్త సమాజం ఆధ్వర్యంలో అమ్మవారికి పూజలు

అభివృద్ధి పనులను చేపడదాం..



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్



అంబేద్కర్ కమ్యూనిటీ హాల్‌ను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్

మణికొండ: మున్సిపాలిటీలలో పెరుగుతున్న జనాభా, కాలనీలు, గేటెడ్ కమ్యూనిటీలకు అనుగుణంగా అభివృద్ధిని కోరుకుంటున్నారని, వారికి అన్ని రకాల అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టి వారి మన్ననలు పొందుదామని ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్ అన్నారు. ఆదివారం రాత్రి ఆయన నార్సింగి మున్సిపాలిటీ కేంద్రంలో రూ. 4 కోట్లతో నిర్మించిన అంబేద్కర్ కమ్యూనిటీ హాల్, ఆయన విగ్రహాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మున్సిపాలిటీలలో అన్ని కాలనీలలో వారు కోరిన అభివృద్ధి పనులను అనేకం చేపట్టామని, మరిన్ని చేయాల్సిన అవసరం ఎంతో ఉందన్నారు. ఎక్కువ మంది ప్రజలకు ఇబ్బందులకు గురి చేస్తున్న సమస్యలను గుర్తించి, వాటి నివారణకు పూర్తి స్థాయిలో కలసికట్టుగా కృషి చేయాల్సిన అవసరం ఎంతో ఉందన్నారు. నిధుల లభ్యతను బట్టి మున్సిపాలిటీలలో అభివృద్ధి పనులు శరవేగంగా కొనసాగుతున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ముదిరాజ్ కార్పొరేషన్ చైర్మన్ జ్ఞానేశ్వర్‌ముదిరాజ్, నార్సింగి మున్సిపల్ చైర్‌పర్సన్ మైలారం నాగపూర్ణ శ్రీనివాస్, వైస్ చైర్మన్ విజయ్‌బాబు, మున్సిపల్ కమిషనర్ కృష్ణమోహన్‌రెడ్డి, కౌన్సిలర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

నేడు అన్నదానం

రాజేంద్రనగర్: దేవీశరన్నవరాత్రి కార్యక్రమంలో భాగంగా బుద్వేల్ గ్రీన్ సిటీ పోచమ్మ ఆలయ ఆవరణలో మంగళవారం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు దేవాలయ కమిటీ చైర్మన్ రజనీకాంత్ గౌడ్ తెలిపారు. ఉదయం ప్రత్యేక అలంకరణ, పూజా కార్యక్రమాల అనంతరం మధ్యాహ్నం 12.30 గంటలకు అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశామన్నారు. ఈ కార్యక్రమానికి భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై అన్నదాన ప్రసాదాన్ని స్వీకరించాలని కోరారు.

సమస్యపై డీసీకి ఫిర్యాదు

రాజేంద్రనగర్: తెలంగాణ రాష్ట్ర అంబేద్కర్ యువజన సంఘం, గ్రేవ్ యార్డ్ కమిటీ రజక సంఘం ఆధ్వర్యంలో సోమవారం రాజేంద్రనగర్ సర్కిల్ ఉపకమిషనర్ రవి కుమార్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. బంగారు మైసమ్మ దేవాలయ ప్రహరీ గోడ ధ్వంసం అయ్యిందని, ప్రహరీ కూడా నిర్మాణానికి జీహెచ్ఎంసీ సహకరించాలని ఉప కమిషనర్‌ను కలిసి కోరినట్లు తెలిపారు. అలాగే వరదనీరు వెళ్లేందుకు కాలువను ఏర్పాటు చేయాలని విన్నవించినట్లు తెలిపారు. అందుకు ఉపకమిషనర్ సానుకూలంగా స్పదించారని వెల్లడించారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ



మణికొండ: ఆసుపత్రులలో చికిత్స పొందిన పేదలకు ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులకు ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్ అందించారు. మున్సిపాలిటీ పరిధిలోని చిత్రపురి కాలనీకి చెందిన లలితకు రూ.60 వేలు, పుప్పాలగూడకు చెందిన సత్యనారాయణకు రూ.42వేల చెక్కులను ఆయన ఆదివారం తన నివాసంలో అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. పేదలు ఇలాంటి పథకాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ రామకృష్ణారెడ్డి, మాజీ ఎంపీపీ తలారి మల్లేష్, మాజీ సర్పంచ్ జైహింద్ రావు తదితరులు పాల్గొన్నారు.

కాముని చెరువుకు కొత్త శోభ

శంషాబాద్: బతుకమ్మకు మరింత గుర్తింపు తీసుకొచ్చేందుకు ఏర్పాటు చేసిన బతుకమ్మ బొమ్మలు కాముని చెరువుకు కొత్త శోభను తీసుకొచ్చాయని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్ అన్నారు. మున్సిపల్ చైర్‌పర్సన్ సుష్మారెడ్డి తన సొంత ఖర్చులతో కాముని బతుకమ్మ ఘాట్ పక్కనే ఆకర్షణీయంగా తల్లీ కూతురు బతుకమ్మ తీసుకున్న అందమైన బొమ్మలను ఏర్పాటు చేయించారు. వీటిని ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్ ప్రారంభించి మాట్లాడారు. బతుకమ్మ బొమ్మల ఏర్పాటు తన కల అని మున్సిపల్ చైర్‌పర్సన్ సుష్మారెడ్డి అన్నారు. స్థానిక కౌన్సిలర్ విజయలక్ష్మి, మున్సిపల్ వైస్‌చైర్మన్ బండి గోపాల్ యాదవ్, కౌన్సిలర్లు వై.కుమార్, అజయ్, శ్రీకాంత్, వెంకటేష్, అశోక్, రేణుక, లావణ్య, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



కాముని చెరువు వద్ద బతుకమ్మ బొమ్మలను ఆవిష్కరించిన ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్ తదితరులు

బతుకమ్మ నిమజ్జన ఏర్పాట్ల పరిశీలన



జీహెచ్‌ఎంసీ అధికారులతో పల్లెచెరువులో పర్యటిస్తున్న కార్పొరేటర్ తోకల శ్రీనివాస్‌రెడ్డి

మైలార్‌దేవ్‌పల్లి: పల్లెచెరువులో బతుకమ్మ నిమజ్జన ఉత్సవాలను జరుపుకోవడానికి అన్ని ఏర్పాట్లు చేయాలని డివిజన్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్‌రెడ్డి జీహెచ్ఎంసీ అధికారులకు ఆదేశించారు. సోమవారం డివిజన్ పరిధిలోని పల్లెచెరువులో బతుకమ్మ నిమజ్జనానికి మహిళలకు ఇబ్బందులు తలెత్తకుండా ఉండేందుకు ఆయన పనులను పరిశీలించారు. అనంతరం కార్పొరేటర్ తోకల శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ.. దసరా రోజున పెద్ద ఎత్తున జరిగే ఉత్సవాలకు జీహెచ్ఎంసీ అధికారులు అన్ని మౌళిక వసతులు కల్పించాలని కోరారు. మహిళలకు ఇబ్బందులు తలెత్తకుండా రోడ్డుకు ఇరువైపుల టెంపర్వరీ స్ట్రీట్ లైట్లు ఏర్పాటు చేయాలని, రోడ్లపై ఏర్పడిన గుంతలను మట్టితో పూడ్చాలని సూచించారు. బతుకమ్మ నిమజ్జనానికి మహిళలకు ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని అధికారుకు ఆదేశించారు. సర్కిల్ ఈఈ నరేందర్‌గౌడ్, ఏఈ నరసింహమూర్తి, వర్క్‌ఇన్‌స్పెక్టర్ రాహుల్, దేవాలయ కమిటీ సభ్యులు అక్కెం క్రిష్ణ, ప్రతాప్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

డ్రైనేజీ వ్యవస్థను ఆధునీకరిస్తున్నాం



అత్తాపూర్‌లో జరుగుతున్న డ్రైనేజీ నిర్మాణ పనులు

అత్తాపూర్: అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన డ్రైనేజీ నిర్మాణాలకు ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందని రాజేంద్రనగర్ సర్కిల్ ఎగ్జిక్యూటీవ్ ఇంజనీర్ నరేందర్‌గౌడ్ అన్నారు. పాత కాలంలో వేసిన కచ్చా మోరీల స్థానంలో నూతనంగా డ్రైనేజీ వ్యవస్థను ఆధునీకరించడం జరుగుతుందని ఆయన తెలిపారు. సోమవారం జరుగుతున్న పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఇప్పటికే సుమారు 11 కోట్ల రూపాయల ఖర్చుతో అంతర్జాతీయ ప్రమాణాలతో ప్రధాన రహదారుల్లో జీహెచ్ఎంసీ ఇప్పటికే పూర్తి చేయడం జరిగిందన్నారు. బహుళ అంతస్తుల నిర్మాణాలు చేపట్టే కాంట్రాక్టర్లు డ్రైనేజీ వ్యవస్థను ఆధునీకరించుకున్న తర్వాత ఇంటి నిర్మాణాలు చేపట్టుకోవాలని బిల్డర్లకు సూచించారు. నిర్మాణాలకు ముందే సాయిల్ టెస్ట్ చేసుకోవాల్సిన అవసరం ఉందని, కొన్ని కొన్ని సందర్భాలలో నిర్మాణాలు కుంగిపోవడం జరిగిన విషయాన్ని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో అధికారులు, సిబ్బంది ఉన్నారు.

ఘనంగా బతుకమ్మ సంబురాలు

బండ్లగూడ: మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో బతుకమ్మ ఉత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి. 18వ డివిజన్ ధాత్రి కాలనీలో 5వ రోజు బతుకమ్మ సంబరాలు చేపట్టారు. ఈ ఉత్సవాల్లో కార్పొరేటర్ స్రవంతినరేందర్ హాజరై మహిళలతో కలిసి బతుకమ్మ ఆడారు. ఈ కార్యక్రమంలో మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



బతుకమ్మ సంబరాల్లో కార్పొరేటర్ స్రవంతినరేందర్



శంషాబాద్‌లో బతుకమ్మలో మున్సిపల్ చైర్‌పర్సన్ సుష్మ తదితరులు



బతుకమ్మ ఉత్సవాల్లో మాట్లాడుతున్న నార్సింగి చైర్‌పర్సన్ నాగపూర్ణ



మహిళలతో కలిసి దాండియా ఆడుతున్న యాంకర్ శ్యామల



మణికొండలో బతుకమ్మ ఉత్సవాల్లో పాల్గొన్న మహిళలు



కోకాపేటలో బతుకమ్మ ఆడుతున్న మహిళలు

ఫ్యామిలీ డిజిటల్ కార్డుల సర్వే



సర్వేలో పాల్గొన్న కార్పొరేటర్ సంగీత, జిల్లా కలెక్టర్ తదితరులు

అత్తాపూర్: ఫ్యామిలీ డిజిటల్ కార్డుల కోసం ప్రజలు తమ దరఖాస్తులను సమర్పించాలని డివిజన్ కార్పొరేటర్ మోండ్ర సంగీతగౌరీశంకర్ సూచించారు. సోమవారం హైదర్‌గూడలో జిల్లా కలెక్టర్, జోనల్ కమిషనర్, సర్కిల్ ఉపకమిషనర్ రవికుమార్‌తో కలిసి ఇంటింటికి తిరుగుతూ ప్రజల నుంచి దరఖాస్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం అందజేస్తున్న ఫ్యామిలీ డిజిటల్ కార్డులను పొందేందుకు ప్రజలు తమ వివరాలను సమర్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు, సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.

90 రోజుల స్పెషల్ డ్రైవ్ విజయవంతం చేయాలి



అత్తాపూర్: జలమండలి వారు ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 90 రోజుల స్పెషల్ డ్రైవ్‌ను విజయవంతం చేయాలని ఎమ్మెల్సీ మిర్జా రహమత్‌బేగ్ అన్నారు. సోమవారం ఆయన 90 రోజుల స్పెషల్ డ్రైవ్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈ స్పెషల్ డ్రైవ్‌లో ముఖ్యంగా ప్రతినిత్యం పొంగుతున్న డ్రైనేజీలను గుర్తించాలని, అన్ని డివిజన్లలో ఈ స్పెషల్ డ్రైవ్‌ను పక్కాగా అమలు చేయాలన్నారు. అంతేకాకుండా నాణ్యత గల మ్యాన్‌హోల్స్ మూతలను వేయాలని ఆయన కోరారు. ప్రభుత్వం చేపట్టిన ఈ స్పెషల్ డ్రైవ్ విజయవంతం అయితే డ్రైనేజీ సమస్యలకు చెక్ పెట్టినట్లు అవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ నవాజుద్దీన్ అహ్మద్, జలమండలి సీజీఎం వినోద్, భార్గవ, డీజీఎం సుధీర్ తదితరులు పాల్గొన్నారు.

సాక్షి
మీరు వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు, శ్రద్ధాంజలి, వర్ధంతి,
జయంతి, వ్యాపార, ఉద్యోగ ప్రకటనలు, నోటీసులు, బహిరంగ ప్రకటనలు
మొదలగు అన్ని రకాల ప్రకటనలు సాక్షి దినపత్రిక కొరకు సంప్రదించండి.
9553955684
9010221230